R.N.I. No. TEL TEL/2014/5772
PORU TELANGANA Telugu Dail

# పోరు తెలగాణ

డిజిటల్ తెలుగు దినపత్రిక

సంపుటి: 11 | సంచిక: 288 | మంగళవారం, 16 సెప్టెంబర్, 2025 | ఎడిటర్: కొండ ప్రవీణ్ కుమార్ | పేజీలు: 05 | వెల: 03/-






## బీహార్ సర్ ప్రక్రియపై సుప్రీం కీలక వ్యాఖ్యలు

- చట్టబద్ధత లోపిస్తే మొత్తం ప్రక్రియను రద్దు చేస్తాం
- కేంద్ర ఎన్నికల సంఘానికి సుప్రీం ధర్మాసనం హెచ్చరిక

న్యూఢిల్లీ,
అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న బీహార్‌లో కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ సర్ పక్రియపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. కేంద్ర ఎన్నికల సంఘం అనుసరించిన పద్ధతిలో ఏదైనా చట్టవిరుద్ధంగా జరిగితే మొత్తం సర్ పక్రియను రద్దు చేస్తామని ఈసీని హెచ్చరించింది. సర్‌కు వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్లను సోమవారం జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మల్య బాగ్చిలతో కూడిన ద్విసభ్య ధర్మాసనం విచారించింది. ఈ సందర్భంగా సర్ పక్రియపై ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది.రాజ్యాంగబద్ధ సంస్థ అయినా ఎన్నికల సంఘం బీహార్ సర్ పక్రియలో చట్టం, తప్పనిసరి నియమాలను పాటిస్తుందని తాము భావిస్తున్నామని ధర్మాసనం అభిప్రాయం వ్యక్తం చేసింది. బీహార్ సర్ పక్రియపై ఎలాంటి మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేమని.. తుది తీర్పు దేశవ్యాప్త సర్ ప్రక్రియకు వర్తిస్తుందని పేర్కొంది. బిహార్ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణకు ఎన్నికల కమిషన్

-మిగతా 2 లో



# వీధి దీపాలకు సోలార్ పవర్

### పకడ్బందీగా వీధి దీపాల నిర్వహణ

- సోలార్ పవర్‌పై సాధ్యాసాధ్యాల పరిశీలన
- ఐఐటి సంస్థలతో ఆడిటింగ్ జరిపేలా చర్యలు
- పెద్ద కంపెనీల నుంచి టెండర్ల ఆహ్వానం
- అధికారులతో సమీక్షలో సీఎం రేవంత్ ఆదేశం





హైదరాబాద్,
వీధి దీపాల నిర్వహణ కోసం పెద్ద కంపెనీల నుంచి వెంటనే టెండర్స్ పిలవాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. సోమవారం బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో మున్సిపల్, పంచాయతీ రాజ్, జీహెచ్‌ఎంసీ అధికారులతో సీఎం రేవత్‌రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహిచారు. ఈ సమావేశంలో అధికారులకు పలు అంశాలపై సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశర చేశారు. వీధి దీపాలకు సోలార్ పవర్‌ను వినియోగించడంపైన సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని సూచించారు. ఐఐటీ లాంటి సంస్థలతో థర్డ్ పార్టీ ఆడిట్ చేయించాలని మార్గనిర్దేశర చేశారు.

-మిగతా 2 లో



## కవితతో విష్ణువర్ధన్ రెడ్డి భేటీ

- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై మంతనాలు

హైదరాబాద్,
మాజీ ఎమ్మెల్యే, దివంగత పీజేఆర్ తనయుడు విష్ణువర్ధన్ రెడ్డి, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితతో భేటీ అయ్యారు. జూబ్లీహిల్స్ సెగ్మెంట్ ఉప ఎన్నిక జరగనున్న నేపథ్యంలో వీళ్లిద్దరి భేటీ ప్రాధాన్యం సంతరించుకుంది. పీజేఆర్ వారసుడిగా రాజకీయ అరంగేట్రం చేసిన విష్ణువర్ధన్ రెడ్డి ఖైరతాబాద్ నుంచి 2008లో నిర్వహించిన ఉప ఎన్నికలో ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. తర్వాత 2009లో జూబ్లీహిల్స్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలోకి దిగి విజయం


-మిగతా 2 లో

## అమెరికాలో మళ్లీ టిక్‌టాక్..

- చైనాతో డీల్ కుదిరిందన్న ట్రంప్

న్యూయార్క్
టిక్‌టాక్ యాప్ మళ్లీ అమెరికాలో వాడనున్నారు. ఆ సోషల్ మీడియా యాప్ వాడకం గురించి చైనాతో డీల్ జరిగినట్లు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఇవాళ వెల్లడించారు. టిక్‌టాక్ యాప్‌ను ఆపరేషనల్‌గా ఉంచేందుకు చైనా కంపెనీతో దాదాపు ఓ ఒప్పందం కుదిరినట్లు ఆయన చెప్పారు. టిక్‌టాక్ వ్యవహారం గురించి చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్‌తో శుక్రవారం చర్చలు జరపనున్నట్లు ట్రంప్ తెలిపారు. దేశంలోని యువత ఆ యాప్ కోసం ఆసక్తిగా ఉన్నట్లు ఆయన వెల్లడించారు. అమెరికా, ఈయూ, చైనా మధ్య జరిగిన వాణిజ్య భేటీపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు.చైనాకు చెందిన టెక్నాలజీ కంపెనీ

-మిగతా 2 లో





## ఖతార్ విషయంలో జాగ్రత్త..

- అది మాకు మిత్రదేశం..
- నెతన్యాహుకు ట్రంప్ వార్నింగ్

న్యూఢిల్లీ,
ఖతార్ రాజధాని దోహా లో హమాస్ నేతలే లక్ష్యంగా ఇజ్రాయెల్ వైమానిక దళం గత వారం భీకర దాడులకు పాల్పడిన విషయం తెలిసిందే. ఈ దాడులపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా స్పందించారు. ఈ మేరకు ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహుకు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. ఖతార్ తమకు చాలా ముఖ్యమైన మిత్ర దేశమని చెప్పారు. ఖతార్ విషయంలో జాగ్రత్తగా ఉండాలని, ఏదైనా నిర్ణయం తీసుకోవాలనుకున్నప్పుడు ఆచితూచి వ్యవహరించాలని ఇజ్రాయెల్‌ను హెచ్చరించారు. 'నెతన్యాహు.. ఖతార్ విషయంలో జాగ్రత్త. అది అమెరికాకు చాలా ముఖ్యమైన మిత్రదేశం. హమాస్‌పై ఎటువంటి చర్యలు తీసుకున్నప్పటికీ ఖతార్ జోలికి మాత్రం వెళ్లొద్దు. ఏదైనా నిర్ణయం తీసుకోవాలనుకున్నప్పుడు ఆచితూచి వ్యవహరించాలి' అని హెచ్చరించారు.గాజాలో కాల్పుల విరమణ కోసం అమెరికా చేసిన ప్రతిపాదనలపై చర్చించేందుకు గత వారం దోహాలో హమాస్ కీలక నేతలు సమావేశమయ్యారు. ఆసమయంలో

-మిగతా 2 లో



## మరో మూడ్రోజులు భారీ వర్షాలు

### వాతావరణశాఖ హెచ్చరిక

హైదరాబాద్,
తెలంగాణలో మరో మూడురోజులు భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో భారీ వర్షాలు పడే సూచనలున్నాయని చెప్పింది. మంగళవారం ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, వికారాబాద్, సంగారెడ్డి,

-మిగతా 2 లో


## అర్హులైన జర్నలిస్టులందరికి అక్రిడిటేషన్ కార్డులు

- అక్రిడేషన్ కార్డులపై విధివిధాలు రూపొందించాలి
- అధికారులతో సమీక్షలో మంత్రి పొంగులేటి ఆదేశం



హైదరాబాద్
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమం కోసం కట్టుబడి ఉందని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. అర్హులైన జర్నలిస్టులందరికి అక్రిడిటేషన్ కార్డులు అందేలా విధివిధానాలను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. సోమవారం నాడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో హోమ్ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ రవి గుప్తా, ప్రెస్ అకాడమి ఛైర్మన్ కె.శ్రీనివాసరెడ్డి, ఐపిఆర్ స్పెషల్ కమిషనర్ సిహెచ్. ప్రియాంక,

-మిగతా 2 లో



## అమెరికాకు మాస్కో కౌంటర్

### భారత్-రష్యా మధ్య సంబంధాన్ని బలహీనపరిచే ఏ ప్రయత్నమైనా విఫలమవడం ఖాయం..

న్యూఢిల్లీ,
రష్యా చమురు కొనుగోలు చేస్తున్న భారత్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గుర్రుగా ఉన్నారు. ఇప్పటికే భారత్‌పై అధిక సుంకాలు బాదిన ట్రంప్ ఈయూ, జీ-7 దేశాలపై కూడా ఒత్తిడి చేస్తున్నారు. భారత్ దిగుమతులపై అమెరికా తరహాలోనే అధిక సుంకాలు విధించాలని ఆయా దేశాలకు సూచిస్తున్నారు. ఇందుకు జీ-7 సభ్య దేశాలు కూడా సానుకూలంగా స్పందించినట్టు సమాచారం. ఈ పరిణామాలపై మాస్కో తీవ్రంగా స్పందించింది. అగ్రరాజ్యం అమెరికాకు కౌంటర్ ఇచ్చింది.అమెరికా తరహాలోనే ఇతర దేశాలు కూడా భారత్‌పై టారిఫ్‌లు విధించాలని ట్రంప్ ఒత్తిడి తెస్తున్నప్పటికీ ఢిల్లీతో తమ సంబంధం స్థిరంగా కొనసాగుతుందని వ్యాఖ్యానించింది. 'ఢిల్లీ-మాస్కో మధ్య సంబంధాలు స్థిరంగా, నమ్మకంగా ముందుకు సాగుతున్నాయి. దానిని బలహీనపరిచే ఏ ప్రయత్నమైనా విఫలమవడం ఖాయం. అమెరికా, నాటో దేశాల ఒత్తిడిని ఎదుర్కొంటూ రష్యా చమురు కొనుగోలు కొనసాగిస్తున్నందుకు భారత్‌ను అభినందించాల్సిందే. బాహ్య బెదిరింపులు, విమర్శలు ఉన్నా, ఇండియా తన వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని కొనసాగిస్తోంది' అని రష్యా విదేశాంగ శాఖ ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ప్రకటనలో పేర్కొంది.ఉక్రెయిన్‌లో శాంతి నెలకొల్పేందుకు రష్యాపై ఒత్తిడి తేవడమే సరైన మార్గమని అమెరికా భావిస్తున్నది. ఇందులో భాగంగానే రష్యా మిత్ర దేశమైన భారత్‌పై భారీగా సుంకాలు విధించటం ద్వారా ఒకరకంగా

-మిగతా 2 లో

## బండి సంజయ్‌పై కేటీఆర్ 10 కోట్ల పరువు నష్టం దావా

### సిటి సివిల్ కోర్టులో పిటిషన్ వేసిన కేటీఆర్

- ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో నిరాధార ఆరోపణలు చేయడంతో పిటిషన్
- ఆగస్టు 8న బండి సంజయ్ తప్పుడు, అసభ్యకరమైన వ్యాఖ్యలు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



హైదరాబాద్,
కేంద్రమంత్రి బండి సంజయ్‌పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరువు నష్టం దావా వేశారు. బండి సంజయ్‌తో పాటు పలు మీడియా సంస్థలు, సోషల్‌మీడియా ప్లాట్‌ఫామ్‌లపై హైదరాబాద్ సిటి సివిల్ కోర్టులో పిటిషన్ వేశారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో నిరాధార ఆరోపణలు చేయడంతో పాటు తప్పుడు కథనాలను ప్రచురించినందుకు కేటీఆర్ ఈ దావా వేశారు. తప్పుడు సమచారాన్ని తొలగించడంతో పాటు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. నష్టపరిహారంగా రూ.10 కోట్ల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. 2025 ఆగస్టు 8న బండి సంజయ్ తప్పుడు, అసభ్యకరమైన వ్యాఖ్యలు చేశారని కేటీఆర్ తన పిటిషన్‌లో

-మిగతా 2 లో

## ఫీజు రియంబర్స్‌మెంట్‌పై సర్కార్ పరిశీలన

### సీఎం రేవంత్‌తో భట్టి, శ్రీదర్ బాబుల సమీక్ష



హైదరాబాద్,
ఫీజు రియంబర్స్‌మెంట్‌పై కాలేజీ యాజమాన్యాల తీరుపై ప్రభుత్వం ఆగ్రహంగా ఉంది. కాలేజీల బంద్‌తో డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క, ఐటీశాఖ మంత్రి శ్రీధర్ బాబులు సిఎం రేవంత్‌తో చర్చించారు. ఈ క్రమంలో తెలంగాణలో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల చెల్లింపు అంశం మరోసారి హాట్‌టాపిక్‌గా మారింది. ఈ విషయంలో సీఎం ఏ.రేవంత్ రెడ్డి, డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు కలిసి కీలకంగా చర్చించారు. ప్రభుత్వానికి అందిన

-మిగతా 2 లో

## ఫీజు రియంబర్స్‌మెంటులో ఇంత నిర్లక్ష్యమా?

### ప్రభుత్వ తీరుపై మండిపడ్డ ఎంపి ఈటెల



హుజూరాబాద్,
తెలంగాణలోని ఇంజినీరింగ్ కళాశాలలకు గత ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించలేదని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వమే ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లిస్తోందని అన్నారు. హుజూరాబాద్ పట్టణంలోని మధువని గార్డెన్‌లో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. తెలంగాణలో

-మిగతా 2 లో

# వీధి దీపాలకు సోలార్ పవర్

(మొదటి తరువాయి)

రాష్ట్రంలోని అన్ని వీధిదీపాలను కమాండ్ కంట్రోల్ సెంటర్‌తో అనుసంధానం చేయాలని ఆదేశించారు. ఏఐతో ఎప్పటికప్పుడు విశ్లేషణ చేయాలని సూచించారు. గ్రామాల్లో వీధిదీపాల నిర్వహణను గ్రామ పంచాయతీకి అప్పగించాలని మార్గనిర్దేశర చేశారు . రాష్ట్రంలో వీధిదీపాల ఏర్పాటు-, నిర్వహణలో సమూల మార్పులు తీసుకురావాలని ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సీఎం సలహాదారు వేమ నరేందర్‌రెడ్డి, సీఎంఓ ముఖ్య కార్యదర్శి శేషాద్రి, సీఎంఓ కార్యదర్శి మాణిక్ రాజ్, పంచాయతీ రాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి ఎన్. శ్రీధర్, మున్సిపల్ శాఖ కార్యదర్శి శ్రీదేవి, కోర్ అర్బన్ ఏరియా మున్సిపల్ సెక్రటరీ ఇలంబర్తి, జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్‌తో పాటు- అనేక ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో వీధిదీపాల ఏర్పాటు-, నిర్వహణ కోసం పెద్ద కంపెనీల నుండి -టె-ండర్లను పిలవాలని సూచించారు. దీనివల్ల పారదర్శకత పెరిగి, సేవల నాణ్యత మెరుగుపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. అలాగే, వీధిదీపాల కోసం సౌరశక్తి వినియోగం సాధ్యాసాధ్యాలను లోతుగా పరిశీలించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. వీధిదీపాల పనితీరును నిర్ధారించడానికి ఐఐటీ- వంటి ప్రతిష్టాత్మక సంస్థలతో థర్డ్ పార్టీ ఆడిట్ చేయించాలని సీఎం ఆదేశించారు. అంతేకాకుండా, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని వీధిదీపాలను కమాండ్ కంట్రోల్ సెంటర్‌తో అనుసంధానం చేసి, కేంద్రంగా పర్యవేక్షించే విధానాన్ని రూపొందించాలని సూచించారు. దీని ద్వారా ప్రతి దీపం స్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. వీధిదీపాల నిర్వహణలో ఆధునిక సాంకేతికతను ఉపయోగించాలని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. కృత్రిమ మేధస్సు ద్వారా ఎప్పటికప్పుడు విశ్లేషణ జరిపి, సమస్యలను ముందుగానే గుర్తించి పరిష్కారాలు తీసుకోవాలని సూచించారు. సీఎం రేవంత్ ప్రకారం, గ్రామీణ ప్రాంతాల్లో వీధిదీపాల నిర్వహణను పూర్తిగా గ్రామపంచాయతీలకే అప్పగించాలని నిర్ణయించారు. సర్పంచ్‌లకు దీపాల ఏర్పాటు-, నిర్వహణపై పూర్తి అధికారం ఇవ్వబడుతుంది. అయితే, ఈ పనులపై ఎంపీడీవో స్థాయిలో పర్యవేక్షణ ఉండాలని సీఎం స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఉన్న ప్రతి వీధిదీపం, ప్రతి పోల్‌పై సర్వే చేయాలని సీఎం ఆదేశించారు. దీని ద్వారా సమస్యలు, లోపాలు, అదనపు అవసరాలను గుర్తించి త్వరితగతిన చర్యలు తీసుకునే అవకాశం ఉంటు-ందని అన్నారు. వీధిదీపాల వ్యవస్థను ఆధునీకరించడానికి తీసుకుంటున్న ఈ చర్యలు రాబోయే రోజుల్లో రాష్ట్రానికి ఒక మోడల్‌గా నిలుస్తాయని సీఎం రేవంత్ అభిప్రాయపడ్డారు. పారదర్శక విధానాలు, సాంకేతిక ఆధారిత పర్యవేక్షణ, గ్రామీణ స్థాయి అధికారానికి బాధ్యత కల్పించడం ద్వారా వీధిదీపాల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించగలమన్న నమ్మకాన్ని వ్యక్తం చేశారు.

# బండి సంజయ్‌పై కేటీఆర్ 10 కోట్ల పరువు నష్టం దావా

(మొదటి తరువాయి)

పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలలో తెలంగాణ ఎస్‌ఐబీ (స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్) దుర్వినియోగం, ఫోన్ ట్యాపింగ్. ఆర్థిక అవకతవకలకు ముడిపెట్టారని తెలిపారు. ఏబీఎన్ తెలుగు, ఎన్టీవీ, టీవీ5, వీ6, ఏఎన్‌ఎన్ తెలుగు వంటి టీవీ ఛానెళ్లు, అలాగే ఇండియా టుడే, ఎన్డీటీవీ, డెక్కన్ హెరాల్డ్, టైమ్స్ ఆఫ్ ఇండియా వంటి డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లు, అలాగే ఎక్స్ (ట్విట్టర్), యూట్యూబ్, గూగుల్, మెటా (ఫేస్‌బుక్/ఇన్‌స్టాగ్రామ్) వంటి సోషల్ మీడియా సంస్థలు ఈ వ్యాఖ్యలను విస్తృతంగా ప్రసారం చేశాయన్నారు. ఈ వ్యాఖ్యలు కేవలం పరువుకు భంగం కలిగించడమే కాకుండా, తన వ్యక్తిత్వాన్ని దెబ్బతీయడానికి ఉద్దేశించినవిగా ఉన్నాయని తెలిపారు. ఈ ఆరోపణలపై 2025 ఆగస్టు 11న లీగల్ నోటీసు పంపినప్పటికీ, బండి సంజయ్





బేషరతుగా క్షమాపణ చెప్పడానికి నిరాకరించారని.. అందుకే న్యాయస్థానాన్ని ఆశ్రయించానని పిటిషన్‌లో కేటీఆర్ పేర్కొన్నారు. బండి సంజయ్ కేవలం రాజకీయ కక్షతో "విపరీతమైన నిందారోపణలతో దుష్ప్రచారానికి" పాల్పడ్డారని తెలిపారు. అధికారంలో ఉన్న కేంద్ర మంత్రి ఇటువంటి బాధ్యతారహితమైన, పరువు నష్టం కలిగించే వ్యాఖ్యలు చేయడం వల్ల ప్రజా ప్రతినిధుల విశ్వసనీయత, గౌరవానికి తీవ్రమైన పరిణామాలు ఉంటాయని కూడా ఈ ఫిర్యాదులో నొక్కి చెప్పారు. నిరాధార ఆరోపణలపై బండి సంజయ్ బేషరతుగా క్షమాపణలు చెప్పాలని పిటిషన్‌లో కేటీఆర్ డిమాండ్ చేశారు. మరోసారి తన పరువుకు నష్టం కలిగించే కంటెంట్‌ను ప్రచురించకుండా, ప్రసారం చేయకుండా నిందితులను నిరోధించేలా ఉత్తర్వులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లు, మీడియా పోర్టల్స్‌లో ప్రచురించిన కథనాలు, వీడియోలు, పోస్టులను తక్షణమే తొలగించేలా ఆదేశాలు ఇవ్వాలని కోరారు.

# ఫీజు రియంబర్స్‌మెంటులో ఇంత నిర్లక్ష్యమా?


(మొదటి తరువాయి)



రూ.9 వేల కోట్ల రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఉన్నట్లు చెప్పారు. విదేశాలకు వెళ్లే విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం వల్ల చాలా నష్టం జరుగుతోందని ఆరోపించారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో బీసీ విద్యార్థులకు వందశాతం రీయింబర్స్‌మెంట్ ఇస్తామని హామీ ఇచ్చి.. పాత విధానంలోనూ రీయింబర్స్‌మెంట్ చేయలేదని విమర్శించారు. ప్రభుత్వాలు మారినప్పుడు పాత బకాయిలు కూడా చెల్లించాల్సిందేనని అన్నారు. తన రాజకీయ జీవితంలో ఇంత బాధ్యత లేని ప్రభుత్వాన్ని చూడలేదు. సమస్యలు పరిష్కరించకపోతే.. ప్రజాగ్రహానికి గురికాక తప్పదు. రాష్ట్రానికి కావాల్సిన యూరియాను ఒక సంవత్సరం ముందు నిల్వ చేసుకోవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలదే. ముందస్తు ప్రణాళిక లేకపోవడం వల్లే రాష్ట్రంలో యూరియా కొరత తలెత్తింది. కేంద్ర ప్రభుత్వంపై నెపం నెట్టకుండా ఎరువులు వచ్చే మార్గంపై దృష్టి పెట్టాలని ఈటల సూచించారు.

# అమెరికాకు మాస్కో కౌంటర్

(మొదటి తరువాయి)



మాస్కోపై చర్యలు తీసుకున్నట్టేనని అధ్యక్షుడు ట్రంప్ భావిస్తున్నారు. అందులో భాగంగా ఆ దేశం నుంచి చమురు కొనుగోలు చేస్తున్న భారత్, చైనాలను లక్ష్యంగా చేసుకోవాలని చూస్తున్నది. ఈ క్రమంలో ఈయూ, జీ-7 దేశాలు భారత్, చైనాలపై సుంకాలు విధించాలని ట్రంప్ పాలకవర్గం ప్రతిపాదనలు చేసింది. ఇందుకు జీ-7 సభ్య దేశాలు కూడా సానుకూలంగా స్పందించినట్టు తెలుస్తున్నది.

# అర్హులైన జర్నలిస్టులందరికి అక్రిడిటేషన్ కార్డులు

(మొదటి తరువాయి)

సీపీఆర్‌వో జి. మల్సూర్ తో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రధానంగా అక్రిడిటేషన్ పాలసీ, జర్నలిస్ట్‌ల హెల్త్ పాలసీ, జర్నలిస్టుల అవార్డులు, జర్నలిస్టులపై దాడులకు సంబంధించి హైపవర్ కమిటీ- తదతర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ జర్నలిస్టులపై దాడులు జరగకుండా ప్రభుత్వం అన్నీ చర్యలు తీసుకుంటు-ందని, ఇందుకోసం హై పవర్ కమిటీ-ని కూడా పునరుద్దరించాలని నిర్ణయించినట్లు- వెల్లడించారు. ఇందుకు సంబంధించి ఉమ్మడి రాష్ట్రంలో 2008లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం జి.ఓ. జారీచేసిందని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఆ ఊసే ఎత్తలేదని విమర్శించారు. అలాగే, జర్నలిస్టుల జీత భత్యాలకు సంబంధించి త్రైపాక్షిక కమిటీ-ని కూడా పునరుద్దరిస్తున్నట్లు- తెలిపారు. జర్నలిస్టుల హెల్త్ పాలసీపై సమగ్రంగా చర్చించామని, ఇన్సూరెన్స్ పాలసీలో ఏది జర్నలిస్టులకు ప్రయోజనకరంగా ఉంటుందో అనే అంశంపై ఆరోగ్యశ్రీ విభాగంతో కలిసి లోతైన అధ్యయనం చేయాలని అధికారులకు సూచించారు. అక్రిడిటేషన్ పాలసీపై కూడా సుదీర్ఘంగా చర్చించారు. జర్నలిస్టుల నుంచి దరఖాస్తులను స్వీకరించేందుకు ప్రత్యేక వెబ్ సైట్ ను తక్షణమే రూపొందించాలని అధికారులకు సూచించారు. జర్నలిస్టులకు అవార్డులను పునరుద్దరించాలని ప్రెస్ అకాడెమీ ఛైర్మన్ శ్రీనివాస్ రెడ్డి విజ్ఞప్తి పట్ల మంత్రి సానుకూలంగా స్పందించారు. ఈ సమావేశంలో ఆరోగ్యశ్రీ సి.ఇ.ఓ. ఉదయ్ కుమార్, కార్మిక శాఖ అడిషనల్ కమిషనర్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు రియంబర్స్‌మెంట్‌పై సర్కార్ పరిశీలన

(మొదటి తరువాయి)

సమాచారం ప్రకారం, గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం కాలంలో సిద్ధమైన విజిలెన్స్ రిపోర్ట్‌ను తిరిగి పరిశీలించాలని నిర్ణయం తీసుకున్నారు. ఆ రిపోర్ట్‌లో అనేక ప్రైవేట్ ఇంజినీరింగ్ కాలేజీలు నాణ్యతా ప్రమాణాలను పాటించకుండా, విద్యార్థులకు సౌకర్యాలు కల్పించకుండా ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని లాభాల కోసం వినియోగించు కున్నట్లు- స్పష్టంగా తేలినట్టు- తెలుస్తోంది. విద్యార్థి సంఘాలు కూడా ఈ రిపోర్ట్‌ను వెంటనే బహిర్గతం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాయి. కాలేజీలు విద్యా ప్రమాణాలను విస్మరించి బకాయిల చెల్లింపుల పేరుతో ప్రభుత్వాన్ని బ్లాక్‌మెయిల్ చేస్తున్నాయంటూ విద్యార్థి సంఘాలు తీవ్రంగా మండిపడుతున్నాయి. నకిలీ సిబ్బందిని చూపించి అనుమతులు పొందడం, సౌకర్యాలు కల్పించకుండా కోట్లు- దాచుకోవడం, తనిఖీలు తూతూమంత్రంగానే జరగడం వంటి అంశాలను వారు ప్రస్తావిస్తున్నారు. అంతేకాకుండా, కోట్ల రూపాయల నిధులు కాలేజీ యాజమాన్యాల మధ్య చేతులు మారుతున్నాయంటూ ఆరోపణలు వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం విజిలెన్స్ రిపోర్ట్‌ను సమగ్రంగా పరిశీలిం చేందుకు సిద్ధమవుతోంది. అవసరమైతే అక్రమాలకు పాల్పడిన కాలేజీలపై కఠిన చర్యలు తీసుకోవచ్చని సంకేతాలు ఇస్తోంది. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల చెల్లింపుల చర్చలు ఈసారి ఎటువంటి నిర్ణయానికి దారితీస్తాయో విద్యార్థులు, కాలేజీలు, తల్లిదండ్రులు ఆసక్తిగా గమనిస్తున్నారు.

# బీహార్ సర్ ప్రక్రియపై సుప్రీం కీలక వ్యాఖ్యలు

(మొదటి తరువాయి)

అనుసరించిన పద్ధతిలో ఏదైనా చట్టవిరుద్ధంగా కనిపిస్తే మొత్తం 'ఎస్‌ఐఆర్'ను రద్దు చేస్తామని సుప్రీం కోర్టు ఎన్నికల కమిషన్‌ను హెచ్చరించింది. అయితే రాజ్యాంగ సంస్థ అయిన ఎన్నికల సంఘం ఎన్నికల నిర్వహణలో సరైన నిబంధనలను పాటించిందని భావిస్తున్నట్లు పేర్కొంది. బిహార్‌లో ఈసీ చేపట్టిన ఓటరు జాబితా సర్వేకు వ్యతిరేకంగా దాఖలైన వ్యాజ్యాన్ని విచారించిన జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చిలతో కూడిన ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. ప్రస్తుతం ఈ విషయంపై తాము అసంపూర్తి అభిప్రాయాలు వెల్లడించలేమని..అక్టోబర్ 7న తుది వాదనలు విన్న తర్వాత తీర్పును వెలువరిస్తామని అత్యున్నత న్యాయస్తానం స్పష్టం చేసింది. బిహార్ సమగ్ర ప్రత్యేక సవరణలో ఆధార్‌ను కూడా కచ్చితంగా గుర్తింపు కార్డుగా పరిగణించాలని ఇటీవల సుప్రీం కోర్టు ఎన్నికల కమిషన్‌కు మార్గదర్శకాలు జారీ చేసిన విషయం తెలిసిందే. అయితే ముందస్తు సూచనలు ఉన్నప్పటికీ ఎన్నికల అధికారులు ఆధార్‌ను గుర్తింపు కార్డుగా అంగీకరించడానికి నిరాకరిస్తున్నారని ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో న్యాయస్థానం ఎన్నికల కమిషన్ చూపిస్తున్న అభ్యంతరాలను తోసిపుచ్చింది. ఆధార్ పౌరసత్వాన్ని నిరూపించలేక పోయినప్పటికీ.. అది ప్రజల గుర్తింపుకు చట్టబద్ధమైన రుజువుగా మిగిలిపోయిందని స్పష్టం చేసింది. కాగా బిహార్ ఎన్నికలు రానున్న నేపథ్యంలో ఎన్నికల సంఘం ఓటరు జాబితాల 'ప్రత్యేక సమగ్ర సవరణ' పేరిట భాజపాతో కలిసి ఓట్ల చోరీకి ప్రయత్నిస్తోందని విపక్ష కాంగ్రెస్ పార్టీ ఆరోపిస్తోంది. గత కొన్నేళ్లుగా దేశంలో జరుగుతున్న అన్ని ఎన్నికల్లో ఇదే విధంగా ఓట్ల చోరీ జరిగిందని ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు.

# ఖతార్ విషయంలో జాగ్రత్త..

(మొదటి తరువాయి)

హమాస్ నేతలపై 'సమ్మిట్ ఆఫ్ ఫైర్' పేరుతో ఇజ్రాయెల్ విరుచుకుపడింది. . ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహు కార్యాలయం ఈ దాడికి బాధ్యత వహించింది. హమాస్ అగ్రశ్రేణి ఉగ్రవాద నాయకులపై నేటి చర్య పూర్తిగా స్వతంత్ర ఆపరేషన్ అని.. ఇజ్రాయెల్ ఈ ఆపరేషన్‌ను ప్రారంభించి.. నిర్వహించిందని.. దీనికి ఇజ్రాయెల్ పూర్తి బాధ్యత వహిస్తుందని పీఎం కార్యాలయం పేర్కొంది.ఖతార్ స్టేట్ ప్రసార సంస్థ అల్ జజీరా దాడులను ధ్రువీకరించింది. ఈ క్రమంలోనే తమ వైమానిక దళం హమాస్ నాయకులను లక్ష్యంగా చేసుకుని దాడి చేసిందని ఇజ్రాయెల్ సైన్యం తెలిపింది. హమాస్ ప్రతినిధి ఖలీల్ అల్-హయ్యా ఈ దాడిలో చనిపోయాడని అల్ అరేబియా తెలిపింది. ఇజ్రాయెల్ దాడిని ఖతార్ తీవ్రంగా ఖండించింది. ఇది పిరికిచర్య అని, అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘించడమేనని మండిపడింది. ఇజ్రాయెల్ అనాలోచిత చర్యలను సహించబోమని హెచ్చరించింది.

-మిగతా

# కవితతో విష్ణువర్ధన్ రెడ్డి భేటీ

(మొదటి తరువాయి)

సాధించారు. 2018లో కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలోకి దిగిన విష్ణు ఓటమి చెందారు. అప్పుడు దివంగత గోపీనాథ్ బీఆర్‌ఎస్ తరఫున విజయం సాధించారు. 2023 అసెంబ్లీ ఎన్నికలలో మరోసారి టికెట్ ఆశించినప్పటికీ కాంగ్రెస్ పార్టీ నిరాకరించడంతో ఎన్నికల సమయంలోనే కాంగ్రెస్‌కు రాజీనామా చేసి కేసీఆర్‌ను కలిసి బీఆర్‌ఎస్‌లో చేరారు. బీఆర్‌ఎస్ లో చేరినప్పటికీ రాజకీయంగా మాత్రం అంత చురుకుగా ఉండటం లేదు. మాగంటి మరణంతో జూబ్లీహిల్స్‌లో ఉప ఎన్నికలు రావడంతో బీఆర్‌ఎస్‌లో కొనసాగుతున్న విష్ణును కవిత కలుసుకోవడం ఆసక్తిగా మారింది. వీళ్లిద్దరి మధ్య ఉప ఎన్నికపైనే ప్రధానంగా చర్చ జరిగినట్టు- సమాచారం. మీటింగ్ తర్వాత బయటికి వచ్చిన విష్ణు మీడియాతో మాట్లాడారు. తాను కేటీ-ఆర్ వెంటే ఉంటానని, పెద్దమ్మ ఉత్సవాలకు ఆహ్వానించేందుకు మాత్రమే కవిత ఇంటికి వెళ్లినట్టు- చెబుతున్నారు. అనంతరం జరిగిన వెంగళరావ్ నగర్ డివిజన్ సమావేశంలోనూ విష్ణు పాల్గొన్నారు.

# అమెరికాలో మళ్లీ టిక్‌టాక్..

(మొదటి తరువాయి)

బైట్‌డ్యాన్స్.. టిక్‌టాక్ యాప్‌ను డెవలప్ చేసింది. ఆ యాప్ చాలా వరకు దేశాల్లో పాపులరైంది. చైనా వ్యాపారవేత్త జాంగ్ యిమింగ్ 2021లో బైట్‌డ్యాన్స్ కంపెనీని స్థాపించారు. దీని ప్రధాన కార్యాలయంలో బీజింగ్‌లోని హైదియాన్ జిల్లాలో ఉన్నది. కోవిడ్19 సమయంలో టిక్‌టాక్ యాప్‌కు ఫుల్ క్రేజీ వచ్చింది. ఆ యాప్‌లో వీయోలన్నీ వైరల్ అయ్యాయి. దీంతో ఆ యాప్‌కు కౌంటర్‌గా యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్ కూడా షార్ట్ వీడియోలను రిలీజ్ చేశాయి. రీల్స్, షార్ట్స్ పేరుతో ఆ వీడియోలు కూడా ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి.

# మరో మూడ్రోజులు భారీ వర్షాలు

(మొదటి తరువాయి)



మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నారాయణపేట జిల్లాల్లో అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని.. ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వానలు కురిసే అవకాశం ఉందని అంచనా వేసింది. బుధవారం సిద్దిపేట, రంగారాఎడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ, గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ భారీ వానలు కురిసే అవకాశం ఉందని వివరించింది.ఈ మేరకు ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. ఇదిలా ఉండగా.. గడిచిన 24గంటల్లో ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, కామారెడ్డి, రాజన్న సిరిసిల్ల, సిద్దిపేట, రంగారెడ్డి, హైదరాబాద్, వరంగల్‌తో పాటు- పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురిశాయి. అత్యధికంగా సిద్దిపేట జిల్లా నారాయణరావుపేట గ్రామంలో 24.5 సెంటీ-మీటర్ల వర్షపాతం నమోదైంది.

## 2002, 2025 సంవత్సరాల ఓటరు జాబితాలను సరి పోల్చండి

**– రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి.**



పోరు తెలంగాణ ప్రతినిధి. మంచిర్యాల జిల్లా. రాష్ట్రంలో 2002, 2025 సంవత్సరాల ఓటరు జాబితాలను సరి పోల్చాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి ఇతర ఎన్నికల అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు– కలెక్టర్లు, రెవెన్యూ డివిజనల్ అధికారులు, తహసిల్దార్లు, ఇతర అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ 2002, 2025 సంవత్సరాల ఓటరు జాబితాల సరి పోల్చడంలో రెవెన్యూ గ్రామాన్ని ఒక యూనిట్ గా తీసుకుని పరిశీలించాలని తెలిపారు. ఆయా జాబితాలలో ఉన్న ఓటర్ల వివరాలను సరి చూడాలని, నూతనంగా నియమించబడిన బూత్ స్థాయి అధికారులకు తగు శిక్షణ అందించాలని తెలిపారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారులు తమ పరిధిలోని సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు పోలింగ్ కేంద్రాల పరిధిని కేటాయించాలని, ప్రతి సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారి తన పరిధిలోని పోలింగ్ కేంద్రాలను సూపర్ వైజర్లకు కేటాయించాలని తెలిపారు. వారాంతంలోగా కంట్రోల్ టేబుల్ మ్యాపింగ్, ఎలెక్టర్ డాటా మ్యాపింగ్ ప్రక్రియలు పూర్తి చేయాలని, వివరాలను గోప్యంగా ఉంచాలని తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారులు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉన్నారని, రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం ఓటరు జాబితాల మ్యాపింగ్ ప్రక్రియ నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ చంద్రకళ, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాసరావు, తహసిల్దార్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మాతృత్వానికి మచ్చ తెచ్చే సంఘటన –మురికి కాలువలో నెలలు నిండని శిశువు మృతదేహం.



పోరు తెలంగాణ ప్రతినిధి, మంచిర్యాల జిల్లా. భీమారం మండల కేంద్రంలోని లంబడి తండా కాలనీలోని మురికి కాలువలో నెలలు నిండని శిశువు మృతదేహం కలకలం రేపింది. నెలలు నిండని పసికందును మురికి కాలుల పడేయడం మాతృత్వానికి మచ్చ తెచ్చేలా చర్య ఉందని, ప్రజలలో మానవత్వం మంట కలిసి పోతుందని సంఘటన స్థలంలో ఉన్న ప్రజలు వాపోయారు. శిశు మృతదేహాన్ని స్థానికులు చూసి, పోలీసులకు సమాచారం ఇవ్వగా పోలీసులు వచ్చి శిశువు మృతదేహాన్ని పోస్టుమార్టానికి తరలించారు. కేసును దర్యాప్తు చేస్తామని ఎస్ఐ కే.శ్వేత తెలిపారు.

## పురుగుల మందు తాగి వ్యక్తి మృతి



పోరు తెలంగాణ ప్రతినిధి, లక్సెట్టిపేట. లక్షెట్టిపేట మండలం హన్మంతుపల్లి గ్రామానికి చెందిన జెడ కిష్టయ్య అనే 36సంవత్సరాల వ్యక్తి పురుగుల మందు తాగి చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడు గ్రామంలో భూములను కౌలుకు తీసుకొని వ్యవసాయం చేస్తాడు. తను చేసే పంటల కోసం మందులను కొనుగోలు చేసాడు. మందులు కొనుగోలు పంటకు అవసరం ఉన్న దానికంటే ఎక్కువగా ఎందుకు తెచ్చావని తన రెండవ భార్య లక్ష్మి అడగగా అప్పటికే మద్యం సేవించి ఉన్న మృతునికి రెండవ భార్యకి మాటామాట పెరిగి గొడవ పడి లక్ష్మి గ్రామంలో వేరే వాళ్ళ ఇంటికి వెళ్ళింది. ఈరోజు ఉదయం ఇంటికి వచ్చే సరికి వాంతులు చేసుకోవడంతో గమనించి అడగగా రాత్రి పంట కు కొట్టే పురుగుల మందు తాగానని చెప్పగా లక్షెట్టిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్యుల సూచన మేరకు మంచిర్యాల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుని అన్న జెడ లచ్చన్న పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేయడం జరుగుతుంది అని లక్షెట్టిపేట ఎస్సై గోపతి సురేష్ అన్నారు.

## ఎమ్మార్వో కు మెమోరాండం సమర్పించిన ఎమ్మార్పీఎస్ నాయకులు.



పోరు తెలంగాణ ప్రతినిధి, చెన్నూర్ : ఎన్నం సతీష్// పెన్షన్లను పెంచాలని చెన్నూరు ఎమ్మార్వో కు ఎమ్మార్పీఎస్ నాయకులు వినతిపత్రం సమర్పించారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం చెన్నూరు ఎమ్మార్వో కార్యాలయం ధర్నా మరియు ముట్టడి కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో పెట్టిన ప్రకారం వృద్ధులకు, వితంతువులకు ఒంటరి మహిళలకు నేత కార్మికులకు గీత కార్మికులకు 4000 రూపాయల పెన్షన్ అలాగే వికలాంగులకు 6000 పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చెన్నూర్ ఎమ్మార్పీఎస్ నాయకులు, ప్రజలు, పెన్షన్ దారులు పాల్గొన్నారు.

## కమ్యూనిటీ భవనాల అభివృద్ధికి చర్యలు.





**– రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద.**

పోరు తెలంగాణ ప్రతినిధి మంచిర్యాల జిల్లా. ప్రభుత్వం ప్రతి రంగంపై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి దిశగా చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. సోమవారం మంచిర్యాల పట్టణంలోని సున్నం బట్టి వాడలో గల కమ్యూనిటీ హాల్ పని విస్తరణ, నిర్మాణ కార్యక్రమానికి పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, పంచాయతీరాజ్ ఈ.ఈ. రామ్ మోహన్ లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని వర్గాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటుందని, ఇందులో భాగంగా జిల్లాలోని మంచిర్యాల పట్టణంలో సాంస్కృతిక కార్యక్రమాల కోసం కమ్యూనిటీ హాల్ పని విస్తరణ, నిర్మాణం (2వ అంతస్తు) చేపట్టడం జరిగిందని తెలిపారు. ఇందు కొరకు ఎం.పి. లాడ్స్ 2024–25 నిధుల క్రింద 50 లక్షల రూపాయలు కేటాయించడం జరిగిందని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2వ అంతస్తు నిర్మాణ పనులను పూర్తి చేసి జనవరి 1వ తేదీ నాటికి అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చెన్నూర్ నియోజకవర్గ అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించాలి.

**– రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద.**





పోరు తెలంగాణ ప్రతినిధి, మంచిర్యాల జిల్లా. చెన్నూర్ నియోజకవర్గ అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల రాష్ట్ర సమావేశ మందిరంలో పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీకృష్ణ, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డి. సి. పి. ఎ. భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య లతో కలిసి జిల్లా అధికారులు, చెన్నూరు నియోజకవర్గ అధికారులతో అభివృద్ధి పనుల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ జిల్లాలోని చెన్నూరు నియోజకవర్గ అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని, పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వ్యవసాయ సాగులో భాగంగా యూరియా పంపిణీ ప్రక్రియలో జాగ్రత్త వహించాలని, పట్టాదారులు, కౌలుదారులను గుర్తించి ప్రణాళిక ప్రకారం యూరియా అందించాలని తెలిపారు. వ్యవసాయ సాగుకు అవసరమైనంత యూరియా అందించేందుకు సిద్ధంగా ఉన్నామని, యూరియా పక్కదారి పట్టకుండా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. ఇటీవల కాలంలో కురిసిన భారీ వర్షాల కారణంగా నీట మునిగి జరిగిన పంట నష్టం సంబంధిత రైతులకు పరిహారం అందించేందుకు నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వ్యవసాయ యాంత్రికరణ భాగంగా చెన్నూరు నియోజకవర్గానికి 1 వేయి 179 యూనిట్ల వ్యవసాయ పనిముట్లు కేటాయించడం జరిగిందని, వీటి వినియోగం ద్వారా రైతులకు వ్యవసాయ సాగు సులభతరం అవుతుందని తెలిపారు. చెన్నూర్ నియోజకవర్గ పరిధిలో సీజన్ మొత్తానికి పంట సాగుకు అవసరమైన యూరియా అందిస్తామని, రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలిపారు. రోడ్లు భవనాల శాఖ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని కలుపుతూ రహదారులు, అంతర్గత సి. సి. రోడ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని, ఈ క్రమంలో అవసరమైన అటవీ శాఖ అనుమతులు పొందాలని, అనుమతుల విషయంలో ఏమైనా ఇబ్బందులు తలెత్తినట్లయితే తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ప్రజా ఆరోగ్య, మున్సిపల్ శాఖల ఇంజనీరింగ్ విభాగాల ఆధ్వర్యంలో అమృత్ 2.0 పథకం కింద చేపట్టిన అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేసి నీటి సరఫరా చర్యలు చేపట్టాలని తెలిపారు. నియోజకవర్గానికి మంజూరైన స్కిల్ డెవలప్మెంట్ సెంటర్, వైకుంఠదామాల ఏర్పాటుకు చర్యలు వేగవంతం చేయాలని తెలిపారు. భీమారం మండల కేంద్రంలో చేపట్టిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణం పనులు పూర్తయ్యాయని, ప్రారంభానికి సిద్ధం చేయాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులు, ఆరోగ్య కేంద్రాలలో అవసరమైన వైద్య సిబ్బందిని ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపడతామని తెలిపారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో తగు చర్యలు చేపట్టాలని, ఆసుపత్రులలో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంతోపాటు వ్యాధుల వ్యాప్తిని నియంత్రించడంలో పాటించవలసిన జాగ్రత్తలను వివరించాలని తెలిపారు. దోమల వృద్ధిని నిరోధించడంలో భాగంగా ఆయిల్ బాల్స్, ఫాగింగ్, బ్లీచింగ్ పౌడర్ పిచికారి చేయాలని తెలిపారు. మిషన్ భగీరథ పథకంలో ప్రతి ఇంటికి శుద్ధమైన త్రాగునీటిని అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని చెన్నూర్, మందమర్రి, క్యాతనపల్లి మున్సిపాలిటీల పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. అనంతరం గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో రైతులకు పనిముట్లను అందజేశారు. ప్రధానమంత్రి కృషి సించాయి యోజన– వాటర్ షెడ్ అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా ఉత్పాదకత పెంపుదల క్రింద రాయితీతో వ్యవసాయ పరికరాలు 75 శాతం వాటర్ షెడ్ రాయితీ, 25 శాతం లబ్ధిదారుని వాటా కింద అందించడం జరిగిందని తెలిపారు. జైపూర్ మండలంలోని 6 గ్రామాలకు మొదటి దశలో 597 పరికరాలు మంజూరయ్యాయని తెలిపారు. ఈ నెల 17వ తేదీ నుండి అక్టోబర్ 2వ తేదీ వరకు మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని, ఇందులో భాగంగా ఆరోగ్య మహిళ – శక్తివంతమైన కుటుంబం కార్యక్రమం పై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అనిత, వైద్యాధికారులతో కలిసి గోడ ప్రతులను ఆవిష్కరించారు. సామాజిక, ప్రాథమిక, పట్టణ ఆరోగ్య కేంద్రాలు, బస్తీ దవాఖానాలు, ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలలో ప్రత్యేక వైద్య నిపుణుల ద్వారా శిబిరాలలో పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను ఉచితంగా అందించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో 13 రోజుల పాటు 91 వైద్య శిబిరాలు ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మిట్టపల్లి, కానుకూరు గ్రామపంచాయతీలను సందర్శించిన ఎంపీ ఓ.



పోరు తెలంగాణ ప్రతినిధి, మంచిర్యాల జిల్లా. జైపూర్ మండల పంచాయతీ అధికారి శ్రీపతి బాపు రావు మొబైల్ యాప్ ఇన్స్పెక్షన్ లో భాగంగా మండలంలోని మిట్టపల్లి, కానుకూరు, గ్రామ పంచాయతీల ని మొబైల్ ఆప్ నిమిత్తం సందర్శించడం జరిగింది. గ్రామంలో నిర్వహిస్తున్న పారిశుధ్య కార్యక్రమాలను పరిశీలించి తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా సేకరించాలని, గ్రామంలో ప్లాస్టిక్ కవర్లు ఇతర వ్యర్థాలు లేకుండా చూసుకోవాలని, గ్రామ పంచాయతీ పంచాయితీ కార్యదర్శిలకి సూచించడం జరిగింది. రహదారులు మరియు మురుగు కాల్వలు పరిశుభ్రంగా ఉంచాలని సూచించడం జరిగింది. గ్రామ పంచాయతీ రికార్డులను ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని తెలియ చేసినారు. సెగ్రిగేషన్ షెడ్ నందు కంపోస్టు ఎరువు తయారు చేయాలని సూచించారు. పంచాయతీ కార్యదర్శికి సూచించడం జరిగింది. వాటర్ అండ్ శానిటేషన్ కు సంభందించిన రిజిష్టర్లను పరిశీలించారు. అనంతరం, వాటర్ ట్యాంకు చుట్టూ శుభ్రం చేయాలని సూచించారు. సెగ్రిగేషన్ షెడ్ చుట్టు ఇతరులు వేసిన ఆక్రమ పెంచింగును తొలగించలని సూచించడం జరిగింది....పంచాయతీ కార్యదర్శులు సాయి, సురేందర్, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## నేతకాని సాంస్కృతిక కమ్యూనిటీ హాల్ భవనం కు భూమి పూజ చేసిన మంత్రి వివేక్ వెంకటస్వామి, ఎంపీ గడ్డం వంశీకృష్ణ.



పోరు తెలంగాణ ప్రతినిధి , మంచిర్యాల జిల్లా. మంచిర్యాల సున్నం బట్టి వాడ 100 ఫీట్ రోడ్ లో గల నేతకాని సాంస్కృతిక కమ్యూనిటీ హాల్ భవనం విస్తరణ కు భూమి పూజ చేసిన కార్మిక మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ.నేతకాని సంఘ సభ్యుల రిక్వెస్ట్ మేరకు పెద్దపెల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ స్పందించి ఎంపీ లాడ్స్ నుంచి 50 లక్షల నిధులు మంజూరు చేసిన ఎంపీ వంశీ. 50 లక్షల నిధులు కేటాయించినందుకు ధన్యవాదాలు తెలిపిన నేతకాని సంఘం నాయకులు,కమిటీ సభ్యులు. అదేవిధంగా ఎంపీ వంశీ మాట్లాడుతూనేతకానీ బదులు నేట్కానీ అని కులం విషయం లో స్పెల్లింగ్ మిస్టిక్ పడింది. ఈ విషయం పై పార్లమెంట్ లో మాట్లాడాను. ఈ మిస్టిక్ తో నేతకానీ కుల సంఘం చాలా ఇబ్బందులు పడుతున్నారు. అందరం కలసి ఉంటేనే లైఫ్ లో సక్సెస్ అవుతామని కాక ఎప్పుడూ చెప్పేవారు. అదేవిధంగా ఎస్సీలకు కాంట్రాక్ ఇవ్వాలని నేను అధికారులను కోరాను. అదేవిధంగా మంత్రి వివేక్ వెంకటస్వామి, మాట్లాడుతూఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు మంచిర్యాల్లో నేత కానీ భవనానికి నిధులు కేటాయించడం జరిగింది. నేతకాని కులానికి నేను మంచి ప్రియార్టీ ఇస్తా,వారి అభివృద్ధి కోసం కృషి చేస్తా. నేతకాని కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని అసెంబ్లీ లో మాట్లాడాను. నేతకాని కార్పొరేషన్ ఏర్పాటు అయితే ఆర్థికంగా అభివృద్ధి చెందొచ్చు. చెన్నూరు నియోజకవర్గం లో నేత కానీ సంఘాలకు అత్యధిక నిధులు కేటాయిస్తాను. మనకు రిజర్వేషన్ కల్పించేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కొరతాను.

## ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి.

**– జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య.**



పోరు తెలంగాణ ప్రతినిధి మంచిర్యాల జిల్లా ప్రజావాణిలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారుల సమన్వయంతో పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, మంచిర్యాల రాజ్యసభ మండల అధికారి శ్రీనివాస్ రావు లతో కలిసి దరఖాస్తులు స్వీకరించారు. నస్పూర్ మండలం తీగల్ పహాడ్ కాలనీవాసులు తమ ప్రాంతంలో దాదాపు 200 పైన ఇండ్లకు సంబంధించి రాకపోకలు జరిగే చెరువు కట్ట రోడ్డును కొందరు ధ్వంసం చేశారని, వారిపై చర్యలు తీసుకొని, రోడ్డును పునరుద్ధరించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల పట్టణంలోని సూర్య నగర్ కాలనీవాసులు తమ కాలనీకి నల్లా నీరు రాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని, త్రాగునీటి సరఫరాను పునరుద్ధరించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జన్నారం మండలం కిష్టాపూర్ గ్రామపంచాయతీ కొత్తూరు పల్లె గ్రామానికి చెందిన కురిసెంగ శ్రీనివాస్ తన దరఖాస్తులో మండలంలోని దేవుని గూడా గ్రామపంచాయతీ నుండి కొందరు తప్పుడు డిపెండెంట్ సర్టిఫికెట్లు పొందారని, ఈ విషయమై సమగ్ర విచారణ జరిపి అట్టి ధృవపత్రాలను రద్దు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. దండేపల్లి మండలం తాళ్లపేట గ్రామానికి చెందిన సోయం మధుమిత తాను ఇంటర్ పూర్తి చేసి డ్రాయింగ్ టెక్నికల్ టీచర్ ట్రైనింగ్ పూర్తి చేసుకున్నానని, లక్షెట్టిపేట గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలలో ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కాసిపేట మండలం ధర్మారావుపేట గ్రామం బెస్తవాడకు చెందిన బోరే వెంకటేష్ తమ ప్రాంతంలో ఇళ్లలోకి మురుగునీరు, వర్షపు నీరు చేరడంతో పాటు రోడ్లపై నిలవడంతో ఇబ్బందులు పడుతున్నామని, మురుగు కాలువలపై అక్రమ కట్టడాలు తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను సంబంధిత శాఖల సమన్వయంతో త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎయిర్ పోర్టులను తలపించేలా రైల్వేస్టేషన్ల అభివృద్ధి.

**– మంచిర్యాలలో 26 కోట్ల రూపాయలతో అమృత్ భారత్ పనులు.**

**– కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్**





పోరు తెలంగాణ ప్రతినిధి, మంచిర్యాల జిల్లా. కేంద్ర ప్రభుత్వం ఎయిర్ పోర్టులను తలపించేలా రైల్వే స్టేషన్ల అభివృద్ధి చేపట్టిందని కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. సోమవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్ లో వందే భారత్ 20101 నాగ్ పూర్ – సికింద్రాబాద్ రైలు స్టాపేజీని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద, పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీకృష్ణ, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, శాసనమండలి సభ్యులు అంజిరెడ్డి, డి.ఆర్.ఎం. గోపాలకృష్ణన్, రఘు, దక్షిణ మధ్య రైల్వే ముఖ్య ప్రజా సంబంధాల అధికారి శ్రీధర్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి మాట్లాడుతూ రైల్వే స్టేషన్లను ఎయిర్ పోర్టులను తలపించేలా తీర్చిదిద్దడం జరుగుతుందని, మంచిర్యాలలో 26 కోట్ల రూపాయలతో అమృత్ భారత్ అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. 2019లో దేశవ్యాప్తంగా ప్రధాని నరేంద్ర మోడీ చేతుల మీదుగా 150 వందే భారత్ ట్రైన్లను ప్రారంభించడం జరిగిందని, ఒక్కొక్క ట్రైన్ విలువ 130 కోట్ల రూపాయలతో తెలంగాణ రాష్ట్రంలో 5 వందే భారత్ ట్రైన్లను నడిపించడం జరుగుతుందని తెలిపారు. హైదరాబాద్ నుండి పూణే, హైదరాబాద్ నుండి నాందేడ్ కు వందే భారత్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. 2014 ప్రణాళికలో తెలంగాణ రాష్ట్రానికి 258 కోట్లు కేటాయించడం జరిగిందని, 2025 సంవత్సరంలో 5 వేల 337 కోట్ల రూపాయల రైల్వే బడ్జెట్ కేటాయించడం జరిగిందని తెలిపారు. 80 వేల కోట్ల రూపాయలతో చేపట్టిన 40 ప్రాజెక్టులలో భాగంగా 4 వేల 300 కిలోమీటర్ల మేర రైల్వే ట్రాక్ పనులు పూర్తయ్యాయని, 42 వేల కోట్ల రూపాయల వ్యయంతో పనులు కొనసాగుతున్నాయని, రాష్ట్రంలో రైల్వే స్టేషన్ల అభివృద్ధి చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఏ ప్రాంత అభివృద్ధి అయినా రైలు మార్గం, రోడ్డు మార్గం, విమాన మార్గాలతో ముడిపడి ఉంటుందని, ఆర్థిక అభివృద్ధిలో 11వ స్థానం నుండి 4వ స్థానంలో నిలిచామని అన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి 1 లక్ష 50 వేల కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందని తెలిపారు. దేశంలో నష్టాలలో ఉన్న రైల్వే శాఖను ప్రణాళిక ప్రకారం నడిపిస్తూ లాభాలలోకి తీసుకురావడం జరిగిందని, ప్రజల అవసరాల మేరకు స్టేషన్లలో రైళ్ల నిలుపుదల చేయడం జరుగుతుందని తెలిపారు. 3 కోట్ల 50 లక్షల రూపాయలతో మంచిర్యాలలో ఫుట్ ఓవర్ బ్రిడ్జి పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామని, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉందని తెలిపారు. రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ ఈ ప్రాంతం నుండి ఉదయం వేళలో హైదరాబాద్ కు ట్రైన్ లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ఈ సమయంలో వందే భారత్ స్టాపేజీ ఇవ్వడం సంతోషంగా ఉందని తెలిపారు. మంచిర్యాల నుండి భక్తులు శబరిమలై వెళ్లేందుకు కేరళ ఎక్స్ప్రెస్ రైలును మంచిర్యాలలో హాల్టింగ్ చేయాలని కోరారు. 10 వేల కోట్ల రూపాయలతో రామగుండం యూరియా ప్లాంట్ రీఓపెనింగ్ చేయించడం జరిగిందని, మరొక ప్లాంట్ ఏర్పాటు చేసినట్లయితే యూరియా కొరత ఉండదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## గోల్డ్ మెడల్, ప్రశంసా పత్రం బహుకరణ.




పోరు తెలంగాణ ప్రతినిధి. గాంధీ మెడికల్ కాలేజ్ హైదరాబాద్ లో జరిగిన ఫార్మేషన్ డే సందర్భంగా విద్యార్థుల కు గోల్డ్ మెడల్స్ ఇవ్వడం జరిగినది దీనికి ముఖ్య అతిథి గా పాల్గొన్న డాక్టర్ డి రాజా రెడ్డి చేతుల మీదుగా టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి పల్లవి రెండవ కూతురు డాక్టర్ అక్షయ గడియారం గోల్డ్ మెడల్ మరియు ప్రశంసా పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి మాట్లాడుతూ గాంధీ మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్ పూర్తి చేసుకొని హౌస్ సర్జన్ చేస్తున్న క్రమంలో ఎంబిబిఎస్ రెండవ సంవత్సరంలో మైక్రో బయాలజీ విభాగంలో గోల్డ్ మెడల్ సాధించడం చాలా ఆనందంగా ఉందని మరియు డాక్టర్ గా నిరుపేద వర్గాలకు సేవ చేయాలని ఆశతో నా కూతురు ఉన్నదని తెలుపడం జరిగింది. ఈ సందర్భంగా టిఎన్జీవో జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి రెండో కూతురు గోల్డ్ మెడల్ సాధించడం పట్ల మంచిర్యాల జిల్లా టీఎన్జీవో కార్యదర్శి భూముల రామ్మోహన్, కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య అసోసియేట్ అధ్యక్షులు శ్రీపతి బాపురావు మరియు జిల్లా కార్యవర్గ సభ్యులు అన్ని యూనిట్ల అధ్యక్ష కార్యదర్శులు సభ్యులు శుభాకాంక్షలు తెలపడం జరిగినది..

## తెలంగాణ కార్మిక,గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ కి కృతజ్ఞతలు తెలిపిన ఉద్యోగుల జేఏసి చైర్మన్ గడియారం శ్రీహరి



పోరు తెలంగాణ ప్రతినిధి, మంచిర్యాల జిల్లా. జిల్లా కేంద్రానికి విచ్చేసిన రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ని కలెక్టరేట్ లో మర్యాదపూర్వకంగా కలిసి, ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ సివిల్ సర్వీసెస్ జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ ఏర్పాటు చేసినందుకు మరియు వందే భారత్ రైలుకు మంచిర్యాలలో హాల్ట్ అయ్యేట్లు కృషి చేసినందుకు టీజీఈ జేఏసీ తరపున జే ఏ సి చైర్మన్ గడియారం శ్రీహరి మంత్రి కి మొక్క బహుకరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీజీఈ జేఏసీ కో చైర్మన్ పొన్న మల్లయ్య, పబ్లిసిటీ సెక్రటరీ జాడి రామ్ కుమార్, కార్యదర్శి తంగళ్లపల్లి తిరుపతి, టీఎన్జీవోస్ యూనియన్ బెల్లంపల్లి అధ్యక్షుడు వెంకటేష్ మరియు జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీధర్ రాజు, సురేందర్, యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

## బాల్కొండ లో ఘనంగా హిందీ దినోత్సవం

**– నిర్వహణలో బాల్కొండ హిందీ టీచర్లను ఘనంగా సన్మానించిన మండల విద్యాశాఖాధికారి**



పోరు తెలంగాణ ప్రతినిధి బాల్కొండ (భూమేశ్వర్) బాల్కొండలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లోహిందీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు హిందీ కవుల పైన చిత్రలేఖనం,హిందీ దేశభక్తి పాటలు,కథానాటికలు, సంభాషణలు, కవితలు, దోహాలు,వంటి అంశాలతో చార్టులను ప్రదర్శించారు. భాషపై ఆసక్తిని పెంచే వినూత్న కార్యక్రమాలతో విద్యార్థిని విద్యార్థులు ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి బట్టు రాజేశ్వర్ మాట్లాడుతూ.. ప్రతి భారతీయులందరినీ విభిన్న సంస్కృతుల వారిని ఒక్కతాటిపై తీసుకురావడానికి జాతీయవాదం అభివృద్ధి చెందుటకు హిందీ భాషా ఎంతగానో దోహదం చేసిందని, భారత రాజ్యాంగం 1949 నుండి సెప్టెంబర్ 14 హిందీ దివస్ గా జరపడానికి ముందుకు వచ్చింది.జాతీయ భాష అయిన హిందీ భాష వల్ల విద్యార్థుల ఆలోచనా శక్తి, భాషా ప్రావీణ్యం, భాషాభివృద్ధి జరుగుతుందని అన్నారు. హిందీ విభాగ ఉపాధ్యాయులు విద్యార్థుల్లో రాజ భాషా అయిన హిందీ భాషా పట్ల ఆసక్తిని పెంపొందించినందుకు హిందీ భాషా ఉపాధ్యాయులు సాయికుమార్ మరియు సంగీత రాణి లను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్ కుమార్, పి ఆర్ సీ ప్రభాకర్ , ఉపాధ్యాయుని ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు,

# ఇంట్లో గెలిచి రచ్చ గెలువు


**– కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి**



పోరు తెలంగాణ ఓదెల ప్రతినిధి రవీంద్ర చారి గోట్టి ముక్కులసురేష్ రెడ్డి పై నిప్పులు చెరిగిన ఓదెల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ సాగర్ రెడ్డి ఓదెల మండల కేంద్రం లక్ష్మీ ప్రసన్న ఫంక్షన్ హాల్ లో సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గొట్టి ముక్కుల సురేష్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకొని పార్టీలో ఉన్నప్పుడు చిన్న పిల్లల చేష్టలు రాజకీయ పరిజ్ఞానం లేని ప్రజల సమస్యపై అవగాహన లేక ప్రజలతోటి రైతులతోటి కార్మికుల తోటి కర్షకులతోటి మామేకం కాలేక పార్టీలో కూడా ఇమడలేక ఆవాక్కులు చివాక్కులు వలన పార్టీ మారడం గొట్టిముక్కల సురేష్ రెడ్డికి అలవాటయిపోయింది. ముందు ఇంట్లో గెలిచి రచ్చ గెలువన్నారు పెద్దపెల్లి నియోజవర్గంలో గతంలో కంటే ఇప్పుడు ఎన్ని మెట్రిక్ టన్నుల యూరియా వచ్చిందో తెలుసుకో అని సురేష్ రెడ్డి నీ సూటిగా ప్రశ్నించాడు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి. దేశంలో యూరియా దొరకని పరిస్థితి నెలకొంది దీనికి కారణం ఎవరో ప్రజలు గమనిస్తున్నారని రామగుండం ఎరువుల ఫ్యాక్టరీ నాలుగు నెలల నుండి మూతపడింది కేంద్ర ప్రభుత్వం బాధ్యతగా తీసుకొని ఎరువుల ఫ్యాక్టరీ తెరిపించాలి రాష్ట్రంలో ఏ పార్టీ ఉందో కేంద్రంలో ఏ పార్టీ ఉందో సురేష్ రెడ్డి తెలుసుకోవాలి పెద్దపల్లి నియోజకవర్గం లో మిమ్మల్ని గుర్తించే వారే లేరు. పెద్దపల్లి నియోజవర్గ అభివృద్ధి దాత చింతకుంట విజయ రమణారావు వెంట ఉన్న ప్రతి సామాన్య కార్యకర్తకు మంచి రోజులు వచ్చాయన్నారు విజయ రమణారావు ను విమర్శిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు ఎమ్మెల్యే అవుతానంటూ పగటి కలలు కంటున్నా బిజెపి నాయకులు గొట్టుముక్కల సురేష్ రెడ్డి హనుమంతుని పేటలో ప్రెస్ మీట్ పెడితే జనం ఎలా తరిమికొట్టారో విజయ రమణారావు జోలికొస్తే ఖబడ్దార్ సురేష్ రెడ్డి అని హెచ్చరించారు. అలాగే శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ చైర్మన్ చీకట్ల మొండయ్య మాట్లాడుతూ ఊసరవెల్లిలాగా దినం దినం పార్టీ మారుతూ గొట్టిముక్కుల సురేష్ రెడ్డి బిజెపి పార్టీలోని పరిస్థితి ఏంటి అని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వలన ఓదెల మండలానికి 200 కోట్ల అభివృద్ధి పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బోడకుంట శంకర్, ఆలయ ధర్మకర్తలు కట్కూరి సమ్మిరెడ్డి, జంగం కొమురయ్య, జిలుక రవి, గడిగొప్పుల నరేష్, పచ్చిమట్ల శ్రీనివాస్ గౌడ్, చింతం స్వామి, బైరి రవి ,మార్క సతీష్ గౌడ్, సిరిసేటి రాహుల్,ఎండి సర్వర్, పుప్పల శంకర్, కొలనూరు మాజీ సర్పంచులు సామ డిల్లీ శంకర్, కుంచం మల్లయ్య, దొడే శంకర్, సింగిల్ విండో డైరెక్టర్ బొంగోని రాజయ్య, సామ మోహన్ కుమార్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## విద్యుత్ ఉద్యోగులకు, ఆర్టిజన్లకు దసరా ఇన్సెంటివ్ ఇవ్వండి

**– హెచ్-142 యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కేవీ రామారావు.**





కొత్తగూడెం ఆర్ సి/పాల్వంచ, సెప్టెంబర్ 15(పోరు తెలంగాణ): దసరా పండగను పురస్కరించుకొని విద్యుత్ ఉద్యోగులకు, ఆర్టిజన్లకు 15 రోజుల ఇన్సెంటివ్ ను, జూలై 2025 నుండి రావలసిన కరువు భత్యం(డి ఏ )ను ట్రాన్స్కో, జన్కో, డిస్కమ్స్ యాజమాన్యాలు విడుదల చేయాలని( హెచ్- 142) యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కె వి రామారావు కోరారు. సోమవారం కేటీపీయస్ ఏ కాలనీలోని సంఘం కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశమును నిర్వహించారు. ఈ సమావేశంలో రామారావు మాట్లాడుతూ.. విద్యుత్ సంస్థలలో గతంలో దసరా పండుగకు 15 రోజుల ఇన్సెంటివ్ ను విద్యుత్ ఉద్యోగులకు ఇచ్చే ఆనవాయితీ ఉండేదని, కానీ యాజమాన్యలు గత 7 సంవత్సరాల నుండి ఇన్సెంటివ్ ను నిలిపివేశారని ఇప్పుడు నూతనంగా విద్యుత్ యాజమాన్యాలకు కొత్త సీఎండీలు బాధ్యతలు తీసుకోవడం శుభ పరిణామంగా భావిస్తూ ఈసారన్నా విద్యుత్ ఉద్యోగులకు, ఆర్టిజన్లకు దసరా పండుగను పురస్కరించుకొని 15 రోజుల ఇన్సెంటివ్ ను, జూలై 2025 నుండి రావలసిన(డి ఏ) ను విడుదల చేసే విధంగా నిర్ణయం తీసుకోవాలని కోరారు. రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు కు, ట్రాన్స్కో,జెన్కో, డిస్కమ్ ల సీఎండీలకు లేఖను పంపించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు ఎస్ శ్రీనివాసాచారి, వెంపటి వెంకటేశ్వర్లు, ఎం శివరాం, తోలెం కోటేశ్వరరావు, లక్ పతి, ఉపేందర్, రాములు, బాబురావు, పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ ఆధ్వర్యంలో ఓదెల మండలంలో బైక్ ర్యాలీ



పోరు తెలంగాణ ఓదెల ప్రతినిధి రవీంద్ర చారి సాయుధ పోరాట వారసత్వం కమ్యూనిస్టులే... తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట%శీ%తో బిజెపి కి ఎంత మాత్రం సంబంధం లేదు... సాయుధ పోరాటానికి మతం రంగు పులిమి చరిత్రను వక్రీకరించే కుట్ర... ఓదెల మండలం కనగర్తి గ్రామం నుంచి బైక్ ర్యాలీ నిర్వహించారు డి హెచ్ పి ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి లక్ష్మణ్ ఓదెల సిపిఐ మండల కార్యదర్శి కోడం స్వామి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నైజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా సాగిన మహత్తర సాయుధ పోరాటానికి రావినారాయణ రెడ్డి మద్దుమ్ మొయినొద్దీన్, బద్దం ఎల్లారెడ్డి అరుట్ల కమలాదేవి అరుట్ల రామచంద్ర రెడ్డి దొడ్డి కొమురయ్య ల నాయకత్వంలో సాగిన ఈ పోరాటంలో 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచి,దున్నే వాడికి భూమి కావాలని జాకీర్దారులు జమీందారులకు వ్యతిరేకంగా ప్రజల్ని విముక్తి చేయడం జరిగిందనీ అన్నారు. సాయిధ పోరాటానికి అనువంత సంబంధంలేని బిజెపి ఆర్ఎస్ఎస్ ఈరోజు తెలంగాణ సాయుధ పోరాటాన్ని కూడా వారి చరిత్రగా మలుచుకోవడంలో ఇంతకంటే నీతిమాలిన రాజకీయాలు ఈ దేశంలో లేవని అన్నారు. భూమికోసం,భుక్తి కోసం,వెట్టి చాకిరి విముక్తి కోసం దొరలు, భూస్వాముల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు ప్రజలకు ఎప్పటికి స్ఫూర్తిదాయకమని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 11 నుంచి 17 వరకు ఘనంగా నిర్వహిస్తున్నామని ఈ సందర్భంగా తెలిపారు. నిజాం నిరంకుశ పరిపాలనకు వ్యతిరేకంగా జరిగిన పోరాటాన్ని బిజెపి ప్రభుత్వం హిందూ ముస్లింల మధ్య పోరాటంగా చిత్రీకరించడం విచారకరమని అన్నారు.ఈపోరాటంలో నాలుగువేల అమరవీరుల రక్త తర్పణం చేయడం జరిగిందన్నారు. దొరలు,భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడి దున్నేవాడిదే భూమి కావాలని లక్షలాది ఎకరాల భూమిని పేదలకు పంచిన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీ కె దక్కిందన్నారు.కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం మహోత్తరమైన పోరాటాన్ని అవమానపరిచి సాయుధ పోరాట యోధులకు రావలసిన పింఛన్లను ఎత్తివేసిన హీనమైన చరిత్ర ఉందని విమర్శించారు. సెప్టెంబర్ 17 పేరుతో బిజెపి అమరవీరులను స్మరించుకోవడం సిగ్గుచేటని దీని తీవ్రంగా ఖండించారు. తెలంగాణ రైతంగా సాయుధ పోరాట వారోత్సవాలను ఈనెల 17 వరకు ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఓదెల మండల సహాయ కార్యదర్శి తాళ్ల పెల్లి రమేష్ సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఆళ్ల శ్రీనివాసరెడ్డి పల్లె గట్టయ్య సూత్రాల స్వామి పెరిక లక్ష్మణ్ సమ్మెట నాగేంద్ర లక్ష్మీరాజ%శీ% తాళ్లపల్లి వెంకటరాజు తాళ్ల పెల్లి ఓదెలు పోత్కపల్లిలో జెండా ఆవిష్కరణ చేశారు సిపిఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## లయన్స్ క్లబ్ బాల్కొండ ఆధ్వర్యంలో ఇంజనీర్స్ డే



పోరు తెలంగాణ ప్రతినిధి బాల్కొండ (భుమేశ్వర్) లయన్స్ క్లబ్ ఆఫ్ బాల్కొండ ఫోర్ట్ వారి ఆధ్వర్యంలో సోమవారం రోజున ఇంజనీర్స్ డే సందర్భంగా పంచాయతీ రాజ్ కార్యలయం లో ఇద్దరు ఇంజనీర్స్ ఏ.ఈ. డి. ఈ లను మరియు సబ్ స్టేషన్ ఇంజనీర్స్ కార్యాలయంలో ఏ.ఈ, ఏ.డి. మరియు సబ్ ఇంజనీర్ ను సన్మానించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో అధ్యక్షుడు సల్లగరిగే రాజేందర్, సెక్రెటరీ బోజన్న, ట్రెసరర్ భూస శ్రీనివాస్ సభ్యులు చౌటి కిషన్, తౌటు గంగాధర్, భూస రత్నాకర్, అందే వెంకటగిరి, కటికె శ్రీనివాస్, డా,, రాజు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు,

## మండల స్థాయి సమీక్ష సమావేశంలో పాల్గొన్న పినపాక ఎమ్మెల్యేశ్రీ పాయం వెంకటేశ్వర్లు



బూర్గంపాడు సెప్టెంబర్ 15 పోరు తెలంగాణ జిల్లా ప్రతినిధి కూరపాటి దాసు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం రైతు వేదికలో నిర్వహించిన మండల స్థాయి సమీక్ష సమావేశ కార్యక్రమంలో పినపాక శాసన సభ్యులు శ్రీ పాయం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి లిఎమ్మెల్యేమాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు కల్పిస్తున్నటువంటి పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని అధికారులకు మరియు మీడియా మిత్రులు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ వారికి ఈ సందర్భంగా తెలిపారు ఈ సమీక్ష సమావేశంలో రెవెన్యూ, విద్య, వైద్య, ఇరిగేషన్, విద్యుత్, భగీరథ, వ్యవసాయ, అటవీ శాఖలకు సంబంధించిన అధికారులతో శాఖల వారీగా మండలంలో జరుగుతున్నటువంటి మరియు జరగాల్సినటువంటి పనుల గురించి తెలుసుకొని వారికి దిశా నిర్దేశం చేశారు. రానున్న రోజుల్లో తాగునీటికి ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని అధికారులకు సూచించారు లిలి అనంతరం గ్రామస్తులతో మాట్లాడి వారి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జమల రెడ్డి , ఎంఈఓ ఏదు సింహారాజు పి ఆర్ డి ఈ వెంకటేశ్వర్లు పంచాయతీరాజ్ ఏఈ చక్రధరచారి , పలు శాఖల ప్రభుత్వ అధికారులుగారు.ఈ కార్యక్రమంలో మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తుల తదితరులు పాల్గొన్నారు.

## బాలికల హాస్టల్ ను ఆకస్మిక తనిఖీ చేసిన పినపాక ఎమ్మెల్యే పాయం



మణుగూరు సెప్టెంబర్ 15 పోరు తెలంగాణ జిల్లా ప్రతినిధి కూరపాటి దాసు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం అంబేద్కర్ సెంటర్ నందుగల ప్రభుత్వ ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ పాఠశాలను ఆకస్మిత స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తనిఖీ చేసి విద్యార్థులకు భోజనం మరియు వసతి, పరిసర ప్రాంతాలు, విద్య వివరాలను అడిగి తెలుసుకున్నారు అనంతరం హాస్టల్ సిబ్బందితో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్నటువంటి పౌష్టిక ఆహారం, మెరుగైన వసతులు, మెరుగైన విద్య విషయంలో లోటుపాట్లు ఉండకూడదని పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచి దోమల వల్ల అంటూ వ్యాధులు ప్రబలకుండా చూసుకోవాలని అధికారులను . ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదేశించారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పీరినకి నవీన్ టౌన్ అధ్యక్షులు శివ సైదులు , మండలం ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దసరా ఉత్సవ అవార్డ్స్ పోస్టర్ ఆవిష్కరణ



పోరు తెలంగాణ ఓదెల ప్రతినిధి రవీంద్ర చారి హైదరాబాద్ లో 15 సెప్టెంబర్ 2025 ఈవెంట్స్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 30న జరగనున్న దాండియా నైట్ దసరా ఉత్సవ అవార్డ్స్ 2025 పోస్టర్ ఆవిష్కరణ ప్రోగ్రాం సీఈవో దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగాచేశారు . ఈ కార్యక్రమం పండుగ ఉత్సాహం, ఆధ్యాత్మికత, సాంస్కృతిక వైభవంతో నిండిపోయింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రసన్న కంజర్ల సీఈవో ఫౌండర్ ఉమెన్స్.భవ్య రెడ్డి బిబిఆర్ ఫౌండేషన్, సింధు ఆరుట్ల ఫౌండర్ సింధు హెల్పింగ్ సర్వీస్. డాక్టర్ చవన్ శ్వేత ఫౌండర్ చావనస్ స్కిన్ కేర్ క్లినిక్. పంకజ్ ఫౌండర్ జగదాంబ సారిస్. డాక్టర్ తిరునగిరి స్వామి సైంటిస్ట్. అనంతరం అతిథులు మాట్లాడుతూ ఇటువంటి ఉత్సవాలు మన సంస్కృతిని, సంప్రదాయాలను కొత్త తరానికి పరిచయం చేస్తాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా దుర్గ ప్రసాద్ మాట్లాడుతూ డాండియా నైట్స్ హైదరాబాద్లో సాంస్కృతిక వైభవాన్ని చాటే అద్భుతమైన ఉత్సవంగా నిలుస్తుంది. దసరా ఉత్సవ అవార్డ్స్ ద్వారా సమాజానికి సేవలందిస్తున్న వ్యక్తులు, సంస్థలకు గౌరవం ఇవ్వబడుతుంది అని తెలిపారు.

## సంచార చేపల విక్రయ వాహనంతో మంచి ఉపాధి..




పోరు తెలంగాణ ఓదెల ప్రతినిధి రవీంద్ర చారి పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు పెద్దపల్లి జిల్లా ఓదెల మండలంలోని గూడెం గ్రామానికి చెందిన చిట్ల అర్చన కి ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా రూ.10 లక్షల రూపాయలతో 60 శాతం సబ్సిడీతో మంజూరైన చాపల విక్రయ సంచార వాహనాన్ని సోమవారం రోజున ఎలిగేడు మండలం శివపల్లి గ్రామంలోని తన నివాసం వద్ద రిబ్బన్ కట్ చేసి వాహనాన్ని ప్రారంభించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ... చేపల సంచార వాహనం ద్వారా ఉపాధి కల్పనకు మంచి అవకాశం అని దాని ద్వారా సరఫరా సులభతరం అవుతుందని దీని ద్వారా చేపలు ఎక్కడ ఆర్డర్ పెట్టిన అక్కడికి తీసుకువెళ్ళి ఇచ్చే ప్రక్రియ ఈ వాహనం ద్వారా కొనసాగుతుందని ఈ తరుణంలో మంచి నాణ్యమైన చేపలు లబ్ధిదారులకు . చేరుతాయని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మత్స్య రంగానికి ,ముదిరాజ్ కులస్తులకు పెద్దపీట వేస్తుందని తెలిపారు. డిఆర్డిఏ ద్వారా అనేక వ్యాపారాలు చేసుకునేందుకు అవకాశం ఉందని దాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని అన్నారు.. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్య సహకార సంఘం డైరెక్టర్ శ్రీనివాస్, డి ఆర్ డి అధికారి రవి, మత్స్య శాఖ అధికారి నరేష్ తో పాటు, పిట్టల ఎల్లయ్య పల్లి తాజా మాజీ సర్పంచ్ పిట్టల సరిత రవికుమార్ ,కాంగ్రెస్ నాయకులు ,తదితరులు పాల్గొన్నారు.

## ఓదెల తాసిల్దార్ కు ఘన సన్మానం



పోరు తెలంగాణ ఓదెల ప్రతినిధి రవీంద్ర చారి పెద్దపల్లి జిల్లా ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థాన చైర్మన్ చీకట్ల మొండయ్య సోమవారం తాసిల్దార్ ధీరజ్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి స్వామివారి శాలువా కప్పి స్వామి వారి మెమొంటో అందజేశారు ఈ కార్యక్రమంలో గీత పారిశ్రామిక సహకార సంఘం మాజీ అధ్యక్షులు పచ్చిమట్ల శ్రీనివాస్ గౌడ్, కాని గంటి శంకర్, నాగపురి ఐస్ క్రీమ్ కనకయ్య, తదితరులు ఉన్నారు.

## జీవిత లక్ష్యసాధనలో దారి చూపిన గురువులు

**– తాసిల్దార్ ధీరజ్ కుమార్**




పోరు తెలంగాణ ఓదెల ప్రతినిధి రవీంద్ర చారి పెద్దపల్లి జిల్లా ఓదెల మండల విద్యావనరుల కేంద్రం లో జరిగిన సన్మాన కార్యక్రమంలో ప్రపంచానికి దక్సూచి గురువులే నని అలాంటి వృత్తిలో ఉన్నందుకు ఎంతో గర్వంగా ఉందని తెలియజేస్తూ, సమాజం లో అన్ని వ్యవస్థల్లో కన్నా విద్యావ్యవస్త గొప్పదని అన్ని వ్యవస్థల్లో విధులు నిర్వహించే ఉద్యోగులుగా తీర్చిదిద్దడం కేవలం విద్యావ్యవస్త యొక్క గొప్పతనమేనని పలువురు ఉపాధ్యాయులు గురువృత్తి ని కొనియాడారు.. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథి గా పాల్గొన్న ఓదెల తాసిల్దార్ ధీరజ్ కుమార్ వారి గురువులను గుర్తు చేస్తూ తన జీవిత లక్ష్య సాధనలో దారి చూపిన సైన్స్ టీచర్ను గుర్తు చేశారు. ఓదెల ఎంపీడీవో తిరుపతి మాట్లాడుతూ తన విద్యాభ్యాసం సమయం లో ఉపాధ్యాయులు వారిని ఎలా గైడ్ చేసారో తెలియపరిచారు. సభాధ్యక్షులు ఓదెల విద్యాధికారి రమేష్ మాట్లాడుతూ మండలం లో పనిచేస్తున్న ప్రతి ఒక్క ఉపాధ్యుడు ఉత్తములే అని వారి వారి పాఠశాల పరిధిలో ఉత్తమ సేవలు అందించి ఓదెల మండల విద్యార్థి లోకాన్ని ఉన్నత విలువలు గల పౌరులుగా తీర్చి దిద్దాలని కోరారు. మండలం లో మొత్తం 29 మంది ఉత్తమ సేవలు అందించిన ఉపాధ్యాయులకు మండల ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు,శాలువాలు కప్పి మెామెంటోలతో సత్కారం చేశారు.ఓదెల మండలం నుండి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న రజాక మియా ని శాలువా తో సత్కరించారు. మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు ఇవ్వడం గత 10 ఏళ్లలో ఇదే మొదటి సారి అని ఇలాంటి కార్యక్రమాల ద్వారా ఉపాధ్యాయుల్లో కూడా శ్రమ కు తగ్గ గౌరవం అందడం సంతోషించ దగ్గ విషయం అని పొట్కాపల్లి కాంప్లెక్స్ హెచ్ఎం సాంబయ్య ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో కేజీ బీవీ ఎస్ ఓ జ్యోతి ,ఓదెల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పద్మ ,కొలనూర్ పాఠశాల హెచ్ఎం ఏసుదాసు , మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ జి. శ్రీనివాస్ , ,వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు , సన్మాన గ్రహీతలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆదర్శ పాఠశాల మరియు కళాశాలలో ఘనంగా నిర్వహించిన హిందీ దివాస్





పోరు తెలంగాణ ప్రతినిధి బాల్కొండ (భూమేశ్వర్) తెలంగాణ ఆదర్శ పాఠశాల మరియు కళాశాలలో సోమవారం హిందీ దివస్ ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా పాఠశాలలో వివిధ రకాల వ్యాసరచన పోటీలు, చిత్రలేఖన పోటీలు, మరియు ఉపన్యాస పోటీలు, నిర్వహించడం జరిగింది. ఇందులో గెలుపొందిన పిల్లలకు బహుమతులు కూడా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల మరియు కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ ప్రసాద్, వైస్ ప్రిన్సిపల్ గణేష్ , హిందీ ఉపాధ్యాయులు రేష్మ సుల్తానా, షేక్ ముబాషీర్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.అలాగే హిందీ యొక్క విశిష్ట సేవలను గుర్తించి హిందీ ఉపాధ్యాయులకు సన్మానం కార్యక్రమం నిర్వహించారు,

## ఓదెల రైల్వే స్టేషన్ ను అభివృద్ధి చేయాలని ఎంపీకి వినతి



పోరు తెలంగాణ ఓదెల ప్రతినిధి రవీంద్ర చారి ఓదెల మండలంలోని కొలనూరు పోత్కపెల్లి ఓదెల రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేయాలని ఓదెల స్టేషన్లో పలు రైళ్లను ఆపాలని మూడు రైల్వే స్టేషన్లో హై లెవెల్ బ్రిడ్జిలు నిర్మించాలని ,ఓదెల మల్లన్న ఆలయాన్నిఅభివృద్ధి చేయాలనీ పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ కి వినతి పత్రం అందించిన కాంగ్రెస్ నాయకులు పెద్దపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.